అక్షర కలం తెలుగు దిన పత్రికలో పదవి విరమణ, కోర్టు నోటీసులు, జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును. సంప్రదించండి 93962 18955 aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక


aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణుల మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 204 | 03-09-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## సవాళ్లు ఎదురైనా..భారత్

# 7.8 శాతం వృద్ధి రేటు




- పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు
- సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ



ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.

వార్త 2లో

## ఎమ్మెల్సీ కవిత

# సస్పెన్షన్



బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్

అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

వార్త 2లో



వార్త 2లో

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ



తెలంగాణ ప్రభుత్వం సిఫారసు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు- ఎన్‌డీఎస్‌ఏ గుర్తించిందని.. ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడు దల చేసింది. సీబీఐ విచా రణకు అన్నివిధా లుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.




# కవితది వారి కుటుంబ సమస్య

ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు

ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం

కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు

పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

వార్త 2లో

భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు.

## 5 వేల మంది వీఆర్వోలకు

# నియామక పత్రాలు

5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికా÷-ఫరెన్స్‌లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి

# రాజీనామా ?



అనుచరులతో చర్చిస్తున్న కవిత

నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం

వార్త 2లో

## కాళేశ్వరం కూలింది...

# బిఆర్ఎస్ కుప్పకూలింది

మూడు పిల్లర్లు కూలితే..ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు

సిబిఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి

కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం అనకొండలు బయటపడ్డాయి

బిజెపి ఎంపి లక్ష్మణ్ వ్యాఖ్య

వార్త 2లో



# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు






## పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు

## సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ- పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు- తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



# ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

## బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

## హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్

## అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,**

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ?

## అనుచరులతో చర్చిస్తున్న కవిత

## నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను సస్పెంచ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచ నున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కవితది వారి కుటుంబ సమస్య

## ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు

## ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం

## కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు

## పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

**హైదరాబాద్,**

భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం కూలింది...బిఆర్ఎస్ కుప్పకూలింది

## మూడు పిల్లర్లు కూలితే..ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు

## సిబిఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి

## కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం అనకొండలు బయటపడ్డాయి

## బిజెపి ఎంపి లక్ష్మణ్ వ్యాఖ్య

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఅరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పు కొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు యువత, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది. భారత రాష్ట్ర సమితి రూ. వందలకోట్లకు పడగలెత్తింది. ఇటీవల కాళేశ్వరం కూలితే.. తాజాగా భారత రాష్ట్ర సమితి కూలిపోయింది. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి.. అవినీతిపరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు.

# మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌ల భేటీ

### వీడియో షేర్ చేసిన కాలిఫోర్నియా గవర్నర్



**శాన్‌ఫ్రాన్సిస్కో,**

భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్– అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో పర్యటించడం.. ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌లతో భేటీ కావడం ఆసక్తి రేకెత్తించాయి. ఈ ముగ్గురు అధినేతలు కలిసి ఉన్న వీడియోను కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ ఎక్స్‌లో పోస్టు చేసి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు కౌంటర్ ఇచ్చారు. ఎస్‌సీవో సదస్సు నేపథ్యంలో మోదీ, జిన్‌పింగ్, పుతిన్ లు కలుసుకున్నారు. ఈక్రమంలో రష్యా అధినేత, భారత ప్రధాని చేతులు పట్టు–కొని నడుస్తూ.. జిన్‌పింగ్ వద్దకు వెళ్తున్న వీడియోను న్యూసమ్ పోస్టు చేశారు. దీనికి 'భయపడకండి.. ట్రంప్ తన గార్డ్‌లను షికాగోకు పంపుతున్నారు' అని రాసుకొచ్చారు. షికాగోలో నేరాలు, అక్రమ వలసలను అరికట్టడంలో ట్రంప్ ప్రణాళికలపై ప్రతిష్టంభన నెలకొంది. ఈక్రమంలో ట్రంప్‌ను విమర్శిస్తూ.. న్యూసమ్ ఈ పోస్టు చేసినట్లు– తెలుస్తోంది. దేశంలో శాంతిభద్రతల విషయంలో ఇటీ–వల ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులోభాగంగా షికాగో, న్యూయార్క్‌లలో నేషనల్ గార్డ్స్‌ను మోహరించే యోచనలో ఉన్నట్లు– తెలిపారు. ఆయన ప్రకటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. కాగా.. అక్రమ వలసదారుల ఏరివేతే లక్ష్యంగా ఇటీ–వల లాస్‌ఏంజెలెస్‌లో ఫెడరల్ అధికారులు చేపట్టిన తనిఖీలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ట్రంప్ అక్కడికి నేషనల్ గార్డు బృందాలను తరలించారు. నాడు న్యూసమ్ దీన్ని తీవ్రంగా ఖండించారు. ఇటీవల దేశ రాజధాని వాషింగ్టన్‌లో కూడా నేషనల్ గార్డ్ బలగాలను మోహరిస్తున్నట్లు– ట్రంప్ ప్రకటించారు.

# షాంఘైలో అరుదైన సంఘటన

## జిన్‌పింగ్ కుడిభుజం కైక్వీతో మోడీ భేటీ

**న్యూఢిల్లీ,**

చైనా కమ్యునిస్టు పార్టీలో కఠినమైన వ్యక్తి. పేరున్న కైక్వీ ప్రధాని మోడీతో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోదీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోదీ,కైక్వీ మధ్య దాదాపు 45 నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈసందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకొన్నారు. ఎందుకంటే కైక్వీకి నవ్వడమే తెలియదట. అంటే అంత సీరియస్‌గా ఉండే వ్యక్తి మోడీ చర్చలు జరపడం నిజంగా ఓ శుభపరిణామం. అతడు అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కుడిభుజం అని చైనా కమ్యూనిస్ట్ పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా.. చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ఎస్‌సీవోలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోదీ–జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ– దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ– బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు. కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ



సెక్రటేరియట్‌లో ఫస్ట్‌ర్యాంకింగ్ హోదా, పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు. ఫుజియాన్ ప్రావిన్స్‌కు చెందిన కై, షీ జిన్‌పింగ్ ను 1980ల్లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలాఉన్నా.. చైనా ప్రీమియర్ లి క్వియాంగ్‌తో సమానంగా ఆయన మాట చెల్లుబాటవుతుంది. పార్టీలో తెలివైన వ్యక్తిగా.. అందుబాటులో ఉండే నేతగా ఆయనకు పేరుంది. గతంలో సోషల్ మీడియాలో ఆయనకు కోటి మంది ఫాలోవర్లు ఉండేవారు. జిన్‌పింగ్ అధ్యక్ష పదవి చేపట్టాక దానిని ఆయన పక్కనపెట్టారు. దీంతోపాటు– ఆయన బయట కనిపించడం కూడా అరుదుగా మారింది. ఆ తర్వాత చాలా వేగంగా పోలిట్ బ్యూరోలోకి వెళ్లారు. జిన్‌పింగ్‌ను బహిరంగానే మావోతో పోల్చిన తొలి నాయకుడు ఆయనే. అలాంటి వ్యక్తి అనూహ్యంగా భారత ప్రధాని మోడీతో సమావేశం కావడం భవిష్యత్ బంధానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇది భారత, చైనా సంబంధాలను బలోపేతం చేస్తుందని కూడా అంటున్నారు.

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

### మళ్లీ పెరిగిన వరదలు

### పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం

### ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు

**న్యూఢిల్లీ,**

ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుదప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూథియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపూర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. ఈ ఆరు జిల్లాల్లో మంగళవారం వరకూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. పంజాబ్‌లో వర్షాల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. రాష్ట్రంలోని 793 రోడ్లను మూసి వేశారు. ఈ నెల 3వరకు అన్ని విద్యాసంస్థలను మూసివేయాలని పంజాబ్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. రాజస్థాన్ రాజధాని జైపుర్‌తో సహా పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. రాష్ట్రంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతిచెందారు. ఒకరు నదీ ప్రవాహంలో



కొట్టుకుపోయారు. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు– ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

# ఉప్పొంగుతున్న యమునా నది

## సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరిక

**న్యూఢిల్లీ,**

గత కొన్ని రోజులుగా ఉత్తరాదిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలు, వరదల కారణంగా యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. హరియాణాలోని మయునానగర్‌లోని హత్నికుండ్ బ్యారేజీ వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుండడంతో అధికారులు గేట్లు– ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో దిల్లీలోని యమునా నది డేంజర్ మార్క్ దాటి ప్రవహిస్తోంది. ఇళ్లల్లోకి వరద నీరు చేరుతుండడంతో యమునా తీర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు వరద హెచ్చరికను జారీ చేశారు. మంగళవారం తెల్లవారుజామున యమునా నది 205.33 మీటర్ల డేంజర్ మార్క్ దాటడంతో దేశ రాజధానిలో భారీ వరదలు పోటెత్తే అవకాశం ఉందని దిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే ఖాళీ చేసి, ప్రభుత్వం ఏర్పాటు–చేసిన సహాయక శిబిరాలకు చేరుకోవాలని సూచించింది. సోమవారం హరియాణాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి మూడు లక్షలకు పైగా క్యూసెక్కులు విడుదల చేయడంతో నీటిమట్టం పెరిగినట్లు– తెలుస్తోంది. హత్నికుండ్ నుంచి విడుదలయ్యే నీటివల్ల సాధారణంగా 36



నుంచి 48 గంటల్లో నగరం మొత్తం వరదల్లో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని.. పరిస్థితులను పర్యవేక్షించడానికి దిల్లీ యంత్రాంగం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేఖా గుప్త పేర్కొన్నారు. మరోవైపు మంగళవారం సాయంత్రంలోగా యమునా నది 206 మీటర్ల ఎత్తుకు చేరుకోవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీంతో పలు కార్యాలయాలు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పని చేయాలని సూచించాయి. పలు పాఠశాలలు ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నట్లు– పేర్కొన్నాయి. భారీ వర్షాలకు వరద నీరు పో–టె–త్తడంతో దిల్లీ రోడ్లు జలమయమయ్యాయి. దిల్లీ–జైపుర్ హైవేపై 7–8 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. దాదాపు 3 గంటలకు పైగా ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ప్రతిపక్షాలు దిల్లీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# లండన్ వినాయక నిమజ్జనంలో విషాదం

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి

**హైదరాబాద్,**

లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ–టె–క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

# వామన్‌రావు దంపతుల హత్య

### దర్యాప్తు చేపట్టిన సిబిఐ

**హైదరాబాద్,**

పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన న్యాయవాదులు గట్టు– వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసులో దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 120బీ, 341, 302, 34 సెక్షన్ల కింద సీబీఐ కేసు నమోదుచేసింది. నిందితులుగా వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లను చేర్చింది. 2021, ఫిబ్రవరి 17న పెద్దపల్లి సమీపంలో వామనరావు దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నమోదైన కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ వామన్‌రావు తండ్రి గట్టు– కిషన్‌రావు సుప్రీం కోర్టులో పిషన్ దాఖలు చేశారు. గత నెల 12న పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసును సీబీఐకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీబీఐ కేసు నమోదుచేసింది. ఈ హత్య కేసులో కిషన్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదయింది. అయితే ఈ కేసు దర్యాప్తును చేపట్టి తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆగస్టు 12న ఆదేశించింది. దీంతో ఇప్పటికే రామగిరి పీఎస్‌లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను అదే సెక్షన్ల కింద మంథని మండలం గుంజపడుగుకు చెందిన వెల్ది వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్‌లపై రీరిజిష్టర్ చేసి విచారణ చేపడుతున్నాం' అని సీబీఐ పేర్కొంది. కేసు దర్యాప్తు అధికారిగా ఇన్స్‌పెక్టర్ విపిన్ గహలోత్ వ్యవహరించనున్నారు.

# అడుగడుగునా సామాన్యుడి పక్షం

### పవన్‌కు బాబు, తనయుల శుభాకాంక్షలు

**అమరావతి,**

జనసేన అధినేత, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పవన్‌ది అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. మాటకు కట్టుబడే తత్వం.. జన సైన్యానికి ధైర్యం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు, కార్యకర్తలు, ప్రజల దీవెనతో నిండు నూరేళ్లూ వర్ధిల్లాలి.. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలి.పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువలేనిదని అన్నారు. వెండితెరపై అభిమానులను పవన్ కల్యాణ్ పవర్ స్టార్‌గా అలరించారని మంత్రి లోకేశ్ అన్నారు. జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన పీపుల్ స్టార్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రజల కోసం తగ్గుతారు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారని ప్రశంసించారు. సొంత తమ్ముడి కంటే ఎక్కువగా తనను పవన్ అభిమానిస్తారన్నారు. అండగా నిలుస్తున్న పవనన్నకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అని లోకేశ్ పేర్కొన్నారు.

# బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

### రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక

### వైఎస్ వర్ధంతి సందర్భంగా పిసిపి నివాళి

**హైదరాబాద్,**

గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్‌ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్‌ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్పు.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్దతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమీషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి  పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం  ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం

కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే  మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన



కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.

# కేశవరావు అధ్యక్షతనెడ్యుకేషన్ పాలసీ ఏర్పాటు

**హైదరాబాద్,**

తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటుకు సోమవారం కమిటీని ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావును నియమించింది. ఆయనతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీ-ని ఏర్పాటు- చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ కమిటీ-.. తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు**

**కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# కవిత మరో డ్రామాకు తెరలేపారు

**సిఎం హస్తం ఉందని అనడం దారుణం:కాంగ్రెస్**

**హైదరాబాద్,**

బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సోమవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో మొత్తానికి రూ. లక్షల కోట్ల అవినీతి జరిగిందని కల్వకుంట్ల కవిత ఒప్పుకుందని హస్తం నేతలు స్పష్టం చేశారు. అయితే వాస్తవాలు మాట్లాడితే.. కల్వకుంట్ల కవితను సైతం వదిలి పెట్టరని వారు పేర్కొన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీలోని కలహాలను తమపై రుద్దడం ఏమిటని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నాడంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు హరీష్ రావు, సంతోష్ రావులు ఆరోపిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తు చేశారు. కవిత మరో డ్రామాకు తెర లేపిందంటూ కాంగ్రెస్ నేతలు వ్యంగ్యంగా పేర్కొన్నారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

**పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత**

**చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు**

**అమరావతి,**

పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

**న్యూఢిల్లీ,**

స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను  పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

**కంటెయినర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు**

**ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం**

**మహబూబ్‌నగర్,**

మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున అడ్డాకుల మండలం కాటావరం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటెయినర్ లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా.. ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. బస్సు హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను అఫ్రస్ ఉన్నిసా (70), హసన్ (35), ఎల్లమ్మ (45)గా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

# ఓఎమ్మార్ షీట్‌లో తప్పులుచేయొద్దు

**ఏ చిన్న తప్పు చేసినా చదువు వృథా**

**అభ్యర్థులకు ఎపిపిఎస్సీ సెక్రటరీ సూచన**

**విజయవాడ,**

అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృధా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన  ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఓఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు- ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఒఎమ్ఆర్ షీట్లను పరిగణన లోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు- లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు- చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో  నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూపు-2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ-ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు  ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి  మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్

# డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో విరాట్‌కు నో ప్లేస్

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్‌- టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్?లో బెస్ట్? ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ- విరాట్?కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్?లో మాత్రం విరాట్?కు స్థానం



కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే? ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్?లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్?లో అనేకమంది లెజెండ్స్?తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్?గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలిస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు.అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5 ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్?లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు 'జాక్వెస్ కలిస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేన్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలిస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసిఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలిస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు.ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్?లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో వికంగా సెంచరీతో రప్ఫాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్? మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్?లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.



# 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన బాక్సింగ్ మ్యాచ్

## 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్

క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్?గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్?లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్? మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్?లో బాక్సింగ్? రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు.ఈ గేమ్?లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు.1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్?లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్? పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హోరాహోరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్? రెస్ట్? తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్?ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు.జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు.ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్?గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.

# భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయం

ఐసీసీ మేజర్ టోర్నీల్లో ఒకటైన ఆసియా కప్ ఈ సెప్టెంబర్ 9న ప్రారంభం అవుతుంది. మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న షెడ్యూల్ చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తమ తొలి మ్యాచ్‌లో టీమిండియాతో తలపడనుంది. గ్రూప్ ఎలో భారత జట్టుతో పాటు పాకిస్తాన్, ఒమన్, యుఏఈ ఉన్నాయి. ఈసారి 8 జట్లు ఉండటంతో ఆసియా కప్ లో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. అయితే పాక్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయమని భావించడానికి 3 కారణాలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ అయ్యాడు. గంభీర్ కోచ్‌గా వన్డేలు, టెస్టులు ఎలాగున్నా టీ20ల్లో మాత్రం టీమిండియా రఫ్ఫాడించేస్తుంది. ప్రత్యర్థి ఎవరు అని చూడకుండా వరుస విజయాలు అందుకుంది. ఒక యువ టీ20 జట్టును గంభీర్ తయారు చేస్తున్నాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత, భారత క్రికెట్ జట్టు వరుసగా 5 టీ20 సిరీస్‌లను సాధించింది. 2024లో జింబాబ్వే పర్యటన నుంచి ఇప్పటివరకు భారత్ కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది. ఈ రికార్డులే ఏదైనా నుంచి పొట్టి ఫార్మాట్లో భారత్‌కు తిరుగులేదని నిరూపిస్తున్నాయి.టీ20 ర్యాంకింగ్‌లో భారత్ ప్రస్తుతం నంబర్-1 స్థానంలో ఉంది. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచింది. మరోవైపు ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ భారత్. జట్టులో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నాడు. టీ20లలో ఆసియా కప్ నంబర్-1 బౌలర్ అతడు. అదే సమయంలో, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హార్దిక్ పాండ్యా ప్రపంచ నంబర్ వన్ టీ20 ఆల్ రౌండర్. జట్టులో సగానికి పైగా టీ20 స్పెషలిస్టులు, వరల్డ్ లో టాప్ 5 ర్యాంకుల్లో






ఉన్న ఆటగాళ్లు ఉంటే భారత్ ఆసియా కప్ గెలిచే అవకాశాలు చాలా ఎక్కువ.శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి టాప్ ఆటగాళ్లను ఎంపిక చేయకపోయినా ప్రపంచంలోని టాప్ ప్లేయింగ్ 11 భారత్ వద్ద ఉంది. శుభ్‌మన్ గిల్ ఏడాది తరువాత జట్టులోకి వచ్చాడు. గిల్, అభిషేక్ శర్మ రైట్ లెఫ్ట్ కాంబినేషన్ ఓపెనింగ్ చేస్తే, ఆ తర్వాత తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి హిట్టర్లు ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ లాంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలకం కానున్నాడు. అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా వంటి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో పాటు స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఏ క్షణంలోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఈ ఆటగాళ్లతో బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ తయారు చేయవచ్చు. ఆసియా కప్ లాంటి టోర్నీలో భారత్ ఎప్పటికీ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది.

# ఫిట్‌నెస్ టెస్టు పాసైన రోహిత్ శర్మ

టీమ్‌ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు సారథి శుభ్?మన్ గిల్ ఫిట్?నెస్ టెస్టు క్లియర్ చేశారు. %దీజజ×% బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో తాజాగా నిర్వహించిన ప్రీ-సీజన్ ఫిట్?నెస్ టెస్టుల్లో రోహిత్, గిల్ పాసయ్యారు. ఈ ఇద్దరితోపాటు యశస్వీ జైస్వాల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్ నెస్? టెస్టుల్లో పాసైనట్లు తెలుస్తోంది. ఈ ఫిట్?నెస్ టెస్టింగ్?లో యోయో టెస్టుతోపాటు %ఉశాా% స్కాన్ ఫిట్?నెస్ కూడా పాసయ్యారు. యోయో ఫిట్?నెస్ కోసం కాగా, %ఉశాా% స్కాన్ ఎముకల బలాన్ని పరీక్షిస్తుంది. యోయో సమయంలోనే ఈ పరీక్ష కూడా కంప్లీట్ అయ్యింది.దీంతో ఈ ప్లేయర్లకు 2025 ఆసియా కప్ టోర్నమెంట్?కు లైన్ క్లియర్ అయ్యింది. రోహిత్, శార్దూల్ ఠాకూర్ మినహా, మిగిలిన ఆటగాళ్లు త్వరలోనే ఆసియా కప్ కోసం దుబాయ్?కు ప్రయాణం



కానున్నారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఇక రోహిత్ టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా అతడు మరికొద్ది రోజులు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్?లోనే ఉండనున్నాడు. అయితే, జ్వరం కారణంగా శుభ్?మన్ గిల్ ఇటీవల దులీప్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. జ్వరం కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే దూరమయ్యాడు. దీంతో గిల్?కు ఫిట్?నెస్ పరీక్ష క్లియర్ చేయడం కీలకం అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఫిట్?నెస్ నిరూపించుకున్నాడు. ఈ టెస్టు క్లియర్ అవ్వడంతో గిల్ ఆసియా కప్?లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో గిల్ వైస్ కెప్టెన్ హోదాలో బరిలోకి దిగనున్నాడు. ఇక జైస్వాల్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నీలో స్టాండ్ బై ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. వీళ్లు దుబాయ్?కు వెళ్లనున్నారు. ఇక దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్‌తో సెప్టెంబర్ 4న జరగనున్న సెమీఫైనల్లో ఠాకూర్ వెస్ట్ జోన్‌కు నాయకత్వం వహించనున్నాడు.మరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పడంతో వన్డేల్లోనే ఆడనున్నాడు. ఈ క్రమంలో




భారత్ అక్టోబర్ లో ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమ్‌ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్?లో రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో పాల్గొనే భారత జట్టు : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, రింకూ సింగ్

## వీధి కుక్కలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ జి వి రమేష్



మిర్యాలగూడ సెప్టెంబర్ 02 అక్షర కలం న్యూస్

100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణపై అవగాహన కార్యక్రమంను మిర్యాలగూడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జి వి రమేష్ మాట్లాడుతూ కుక్క కాటు నుండి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి దగ్గరగా నడుస్తూ భయపెట్టి రాళ్లు, కర్రలతో దాడి చేస్తే మీదకు కరవడానికి వస్తాయని, అదేవిధంగా చిన్న కుక్కపిల్లల దగ్గరకు వెళితే తల్లి కుక్క కరిచే ప్రమాదం ఉందని తెలిపారు. వీధి కుక్కల దాడులను నివారించడానికి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వాటిని రెచ్చగొట్టకూడదని తెలిపారు. వీధి కుక్కలకు దూరంగా ఉండాలని, వాటికి ఆహారం వేయకూడదని, అవసరమైతే సమీపంలో పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని తెలిపారు. కుక్క కరిచిన 24 గంటల లోపు టీకాను వేయించుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు పెంపుడు కుక్కల గురించి అవగాహన లేకపోవడం వల్లే వాటి బారిన పడుతున్నారని, దీనిని నియంత్రించడానికి విద్యార్థులకు కూడా సరియైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే మీ బాలికల పాఠశాలలో ఇట్టి అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి శంకర్రావు, మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ ఉపాధ్యాయులు ,వెంకటరమణ,శ్వేత,రవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలి..

### ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురుజీ...



సూర్యాపేట,సెప్టెంబర్ 2 అక్షరకలం :

ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురుజీ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ నగర్, గిరినగర్ అర్బన్ హాస్పిటల్ ముందు ఆశా వర్కర్స్ ఆందోళన చేశారు కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచాలని ధర్నా చేసి వైద్యాధికారికి ఆశా వర్కర్లు మెమోరాండం అందజేశారు.అనంతరం బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురుజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆశ వర్కర్స్ కు 18వేల రూపాయలు వేతనం ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించి అధికారుల వేధింపులు ఆపాలని ఏపి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ఆరోగ్య బీమా,ప్రమాద భీమా,ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు ఇవ్వాలని, ఆశా చనిపోతే మట్టి ఖర్చులకు ముప్పై వేలు ఇవ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అయిదు లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు వెయిటేజీ ఇచ్చి ఏఎన్ఎం పోస్టుల్లో భర్తీ చేయాలని, ఆశా వర్కర్స్ కు 6 నెలల వరకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఫిక్సడ్ వేతనం నిర్ణయి%శీ%చాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు జి. సక్కుబాయి,నాగలక్ష్మి, వెంకటరమణ,ఉమ, విజయలక్ష్మి, రెహానా, పర్విన్, మరియమ్మ, బైనాబాయి, నవ్య,వసంత, కవిత, బుజ్జి నాగపూర్ణిమ,ఉమా నాగమణి, సైదమ్మ,రజిత,సునీత శైలజ, పారిజాత,భవాని పాల్గొన్నారు.

## ఘాటిలో అనుష్కది ఘాటైన పాత్ర

### చిత్ర ప్రమోషన్‌లో దర్శకుడు క్రిష్

అనుష్క చాలా స్వీట్ అని అందరికీ తెలుసు. కానీ, ఆమె ఈ 'ఘాటి'లో చాలా ఘాటుగా ఉంటుందని దర్శకుడు క్రిష్ అన్నారు. 'కొన్ని కథలు చాలా సహజంగా.. పచ్చిగా.. పేలడానికి సిద్ధంగా ఉన్నట్లు- ఉంటాయి. ఈ 'ఘాటి' అలాంటి కథే. ఇందులో అనుష్క నట విశ్వరూపాన్ని చూస్తారని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నారు. ఆయన దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. విక్రమ్ ప్రభు, జగపతిబాబు, చైతన్య రావు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈనెల 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి మాట్లాడుతూ.. 'తూర్పు కనుమలు.. అందులోని పర్వత శ్రేణులు.. అక్కడున్న తీవ్రమైన భావోద్వేగాలు.. చాలా గట్టి మనుషులు.. గొప్ప మనస్తత్వాలు.. ఇవన్నీ కలగలిపి ఓ మంచి కథ చెప్పడానికి ఈ సినిమాతో నాకు అవకాశం దొరికింది. ఈ ప్రపంచాన్ని నాకు తొలుత పరిచయం చేసింది రచయిత డా.చింతకింద శ్రీనివాసరావు. ఆ తర్వాత దీంట్లో శీలావతి లాంటి బలమైన పాత్ర దొరికింది. దాన్ని అనుష్క పోషించింది. ఆమె గతంలో నా 'వేదం' చిత్రంలో సరోజ పాత్రలో నటించారు. స్వీటీ ఈ కథ విన్న వెంటనే 'ఇది గొప్ప అడ్వెంచరస్ సినిమా.. చాలా సవాళ్లతో కూడుకుని ఉంటుంది.. కచ్చితంగా చేద్దామని చెప్పింది. ఇప్పటి దాకా ఆమె చేసిన సినిమాల్లో అత్యుత్తమ నటన కనబర్చిన పాత్రిదే. థియేటర్లలో ఈ చిత్రం చూశాక ప్రేక్షకులూ ఇదే మాట చెప్తారు. గంజాయి నిర్మూలనకు రెండు తెలుగు ప్రభుత్వాలు గట్టిగా కృషి చేస్తున్నాయి. ఉక్కుపాదం మోపుతున్నాయి. ఆ ప్రయత్నాలకు మా ఈ చిత్రం కూడా ఓ ఊతమవుతుందని నమ్ముతున్నాం అన్నారు. సినిమా కూడా అంతే సందేశాత్మకంగా ఉంటుంది. దీన్ని పూర్తిగా రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించారు. ఈ చిత్ర ప్రయాణాన్ని నేనెంతో ఆస్వాదించా. దీంట్లో నేను పోలీసు పాత్రలో కనిపిస్తానని నటుడు జగపతిబాబు అన్నారు.

## తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి : - బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

### తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్.

చిట్యాల: అక్షర కలం ( ప్రతినిధి,)



ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చామని ఒకరు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్రాన్ని ఇచ్చింది తాము అని మరొకరు చెప్పుకొని తెలంగాణ రాష్ట్రాన్ని దోసుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ%యి% నిర్వహణలో భాగంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన ఉద్యమకారులకు, అమరులైన వారి కుటుంబ సభ్యుల కు నిర్వహించిన సన్మాన సభకు ఆయన హాజరై మాట్లాడారు. ఆనాడు నైజాం ప్రాంతాన్ని పాలించిన రజాకార్లు తెలంగాణ ప్రాంత ప్రజలను హింసించి అత్యాచారాలు, హత్యలు చేశారని వారి అరాచకాలకు సజీవ నిదర్శనంగా గుండ్రంపల్లి నిలిచిందన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల మానప్రాణాలను దోచుకున్న రజాకార్లకు వారసులుగా నేడు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తింపు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎన్నో ప్రగల్బాలు పలికిన కెసిఆర్ అధికారంలోకి వచ్చాక కేవలం 10 శాతం ఓట్లు ఉన్న ముస్లింలకు దాసోహం అంటూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పక్కన పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడి అమరులైన ఎంతోమంది పోరాట యోధులను కనీసం స్మరించుకోవడం కూడా పాలక ప్రభుత్వాలకు చేతకాకుండా పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి మరణించిన పోరాట యోధులను స్మరించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రజల కనీస ధర్మమని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలను వడ్డీ పోరాడిన ఉద్యమకారులకు మరియు ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, పాతూరి కరుణ, మొగులయ్య, జిల్లా కార్యదర్శి మైలా నరసింహ, మండల అధ్యక్షుడు పీక వెంకన్న, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, గుండాల నరేష్ గౌడ్, చికిలంమెట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

### నదుల అనుసంధానంతో రవాణా సులభతరం

### రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినల్ల అభివృద్ధి

### బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి

### పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి

### ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినల్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినల్లు ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. లాజిస్టిక్స్ పార్కులు, పోర్టులు, అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈస్ట్ కోస్ట్‌లో ఏపీనే అగ్రస్థానంలో ఉందని, దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలసీ రూపొందిస్తామని అన్నారు. దీనికి 15-20 మందితో కూడిన సలహా బోర్డును ఏర్పాటు- చేస్తామన్నారు. విశాఖ త్వరలోనే టెక్నాలజీ హబ్ ఆఫ్ ఇండియాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున డేటా సెంటర్లు ఇక్కడికి వస్తాయని, సీ కేబుల్ ద్వారా ఇతర ప్రపంచం కూడా విశాఖతో అనుసంధానం అవుతుందన్నారు. ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ మారుతుందని అన్నారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు- నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ-, సెన్సార్లను వాడుకుంటు-న్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం అన్నారు. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీ-లో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక







# ఇక ఏడాదికో సినిమా చేస్తా

## ఘాటీపై రానాతో ఇంటర్వ్యూలో అనుష్క

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పించగలిగిన అనుష్క ఇప్పుడు 'ఘాటీ-' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా-ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ-' నిలుస్తుంది. ఇందులోని వయొలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తిండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుందని చెప్పారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ-నవ్వుతూ బదులిచ్చారు.



# జాన్వీ కపూర్‌తో తీసే ఆలోచనలు

శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు- తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు- బాలీవుడ్ మీడియా పేర్కొంది. ఈ రీమేక్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట. పేరుతో రీమేక్ చేయాలని భావించారు.



# విమెన్ పవర్‌ను పురుషులే గుర్తిస్తారు

## తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో గ్లామర్ రోల్స్ నుంచి వైవిధ్యమైన పాత్రల వరకు తనదైన ముద్ర వేసుకున్న నటి తమన్నా భాటియా. ఇటీవల ఒక కార్యక్రమంలో ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. సాధారణంగా మహిళలు తమ శక్తిని తాము గుర్తించకపోవచ్చుని, కానీ జీవితంలో ఉన్న అద్భుతమైన పురుషుడు దాన్ని ప్రతిబింబంగా చూపిస్తారని ఆమె భావన వ్యక్తం చేసింది. తన జీవితంలో అలాంటి వ్యక్తులు ఉన్నారని ఆమె చెప్పిన తీరు, స్పష్టంగా నటుడు విజయ్ వర్మ గురించి అని అభిమానులు భావిస్తున్నారు. విజయ్ వర్మ తన జీవితంలోకి వచ్చాక తమన్నా నిజంగానే ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా కనిపించింది. అయితే తర్వాత వారి కెరీర్ ప్రెజర్ కారణంగా విభేదాలు వచ్చి విడిపోయారనే వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ జంట ఒకరిపై ఒకరు నెగెటివ్‌గా మాట్లాడకుండా, పరస్పర గౌరవంతో సంబంధాన్ని ముగించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తమన్నా వ్యాఖ్యల్లో అర్థం చేసుకునే స్వభావం ఇప్పుడు మహిళలకు ఒక ప్రేరణ గా మారుతోంది. సాధారణంగా బ్రేకప్‌ల తర్వాత, మీడియా ఎదుట ఏ జంట అయిన అగౌరవంగా మాట్లాడతారు.. కానీ తమన్నా తన భావాలను చెప్పిన తీరు మెచ్చుకోదగినయి.



# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్

## హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్

జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. ఈ మధ్య ఓ పేరు బాగా వినిపిస్తోంది. కానీ ఆమెనే తీసుకుంటున్నారా లేదా అనేది ఒక సస్పెన్స్. దానికి నిర్మాత క్లారిటీ- ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి. లో నిర్వహించారు.





# కల్కి-2కు రెండుమూడేళ్లు పట్టవచ్చు: నాగ్ అశ్విన్

'కల్కి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే, ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 2024 జూన్ నెలలో విడుదలైన 'కల్కి' లో ప్రభాస్ ప్రధాన పాత్రల్లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద దుమ్ము లేపింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ పవర్ ను విశ్వవ్యాప్తంగా మరోసారి చాటి చెప్పింది. ఈ భారీ విజయంతో సినిమా అభిమానులందరి దృష్టి ఇప్పుడు 'కల్కి 2' పై పడింది.తాజగా ఓ పోడ్కాస్ట్‌లో పాల్గొన్న నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 2025 చివర్లో 'కల్కి 2' షూటింగ్ ప్రారంభించాలని అనుకున్నట్లు- ఆయన అన్నారు. అయితే, ఇందులో చాలా అంశాలు కలసి రావాల్సి ఉంది. ముఖ్యంగా సినిమాలోని నటులందరి షెడ్యూల్స్ కుదరాలి. అలాగే ఇప్పటికే ప్రీ-విజువలైజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా పెద్దవి కాబట్టి మరింత సమయం పడుతుంది. ప్రస్తుతానికి ఖచ్చితమైన సమాధానం చెప్పలేను. ఆర్టిస్టులందరూ అందరూ బిజీగా ఉన్నారు అని అన్నాడు.



# వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జయరాం రెడ్డి

**పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ఆర్**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జయరాం రెడ్డి**

**మంగపేట, సెప్టెంబర్ 02 ( అక్షర కలం ) :**



పేద ప్రజల గుండె చప్పుడు, సంక్షేమాభివృద్ధికి చిరునామా దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహా నేత డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) ఆదేశాలు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మండల కేంద్రమైన మంగపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మైల జయరాం రెడ్డి మాట్లాడుతూ 2004లో వైయస్.రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా నిలిచిపోయిందన్నారు. ఈ పాదయాత్రతో వైఎస్ ఆర్ అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు చేరువయ్యారాణి, 2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. పావల వడ్డీ, ఔటర్ రింగ్ రోడ్, 108,పెన్షన్ లు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జల యజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజలకు దగ్గరై ఎన్నో సంక్షేమాలతో ప్రజల మనసును గెలుచుకున్న గొప్ప నాయకుడు అన్నారు. పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేశారన్నారు. 2009 సెప్టెంబర్ 2 న చిత్తూరు జిల్లాలో పర్యటిస్తుండగా వైఎస్సార్ ప్రయాణించిన హెలికాప్టర్ నల్లమల అడవుల్లో కూలిపోవడంతో మరణించడం కాంగ్రెస్ పార్టీకి, ఉమ్మడి రాష్ట్రాల ప్రజలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాల సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి..... సీఎం రేవంత్ రెడ్డి

**డిజాస్టర్ ఫండ్ యూసిలు సమర్పించాలి**

**భారీ వర్షాలు, వరద నష్టం, సహాయంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాలతో కూడిన సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ వర్షాలు, వరద నష్టం, సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దనసరి అనసూయ (సీతక్క), కోమటి రెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు లతో కలిసి, హైదరాబాద్ నుండి సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు, పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల యూసీలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు, 11 కోట్ల విలువ గల జాతీయ రహదారులు, 374 కోట్ల విలువ గల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు. భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు.లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు మాట్లాడుతూ ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో 4124 కోట్ల రూపాయల వరకు నష్టం సంభవించిందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఎస్ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, సిపిఓ శ్రీనివాస్, ఎన్డీఆర్ఎఫ్,, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



**అక్షర కలం /ప్రతినిధి :**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన అభిమానులు ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేసి అభివృద్ధి పథకాలకు నాంది పలికిన వైయస్సార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని, రైతులకు అండగా ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన అందించిన పథకాలు రైతులకు అండగా ఉచిత విద్యుత్, పంటల రుణమాఫీ, జలయజ్ఞం ద్వారా నీటిపారుదల అభివృద్ధి, ఫీజు రీయంబర్స్మెంట్, వైద్యం, ఆరోగ్యశ్రీ 108 అంబులెన్స్ లు, మహిళా సంక్షేమ పథకాలు, పరిశ్రమల అభివృద్ధికి పునాది తో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పుల్లారావు, ఎర్రబోయిన సురేష్, విజయ్, బద్రి,రమావత్ బాలాజీ నాయక్, పిల్లి పాక రమణ, శివ నాయక్, ఎర్రబోయిన రాజు, సపావత్ కార్తీక్, రాయపూడి విజయ్, సత్యాల వెంకటేష్, కారంపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

# మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు .....

**. రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్**

**అధికారులు లబ్ధిదారులకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలి**

**కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయిన హౌజింగ్ ఎండి**







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.లబ్ధిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు.అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివో లు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# వినాయక నిమజ్జన ప్రాంతం వల్లభరావు చెరువును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ తో కలిసి పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్..



**నల్లగొండ /(అక్షర కలం) ప్రతినిధి :**

జిల్లాలో రానున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి జిల్లా ఎస్పీ.. నిమజ్జన ప్రాంతానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్,భారీ కేడింగ్, క్రేన్లు,తాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్ల పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు..నిమజ్జన ప్రాంతాలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ఏవైన అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే స్పందించడానికి అందుబాటులో గజ ఈతగాళ్ళు.. నిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు..అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు..



# విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**మిర్యాలగూడ సెప్టెంబర్ 02**

**అక్షర కల న్యూస్**



మాడుగుల పల్లి మండల పరిధిలోని బొమ్మకల్ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బొమ్మ కంటి సతీష్ నవ్య మరియు బొమ్మ కంటి వెంకన్న సరిత దంపతుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మెంబర్లతో కలిసి మండపం వద్ద గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తులు నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రాజు, అనిల్, హరికృష్ణ,గణేష్,రాకేష్, శివ, వంశీ, బొమ్మకంటి గణేష్, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో మున్సిపల్ కమిషనర్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 02 అక్షర కలం న్యూస్**





మిర్యాలగూడ పట్టణంలోని నాలుగో వార్డ్ లో మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ పర్యటించారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కాలనీ అంతటా పాదయాత్రగా తిరుగుతూ మురికి నీటికాలువలను,గత కొన్ని రోజులుగా కురిసిన భారీవర్షాలకు గుంతలుగా మారి ప్రజలకు, రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ప్రజలందరూ వ్యక్తిగత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అపరిశుభ్రమైన పరిసరాలలో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు.వార్డు ప్రజలతో సంభాషించారు, ఆస్తి పన్ను, నీటి పన్ను, వాణిజ్య లైసెన్స్ సేకరణపై అవగాహన కల్పించారు. ప్రజలకు అభ్యర్థన – ఆ వార్డు అధికారులు అన్ని పన్నుల వసూలు కోసం మీ ఇంటి వద్దకు వస్తారన్నారు మరియు పారిశుధ్యం, వీధి దీపాలు, ఆస్తి పన్ను మున్సిపాలిటీకి ఎటువంటి సమస్యలు ఉన్న స్వయంగా తెలియజేయాలని తెలిపారు. తక్షణమే వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు,వార్డ్ అధికారి, జవాన్లు, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి - ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ బ్రదర్స్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 02 అక్షర కలం న్యూస్**

జడ్చర్ల–కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను (మార్క్) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్



ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్, తదితరులు పాల్గొన్నారు.

## 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

### నగర సభకు మంత్రి తుమ్మల రాక

### జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి

### టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, బి వై, గిరి, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

మంగపేట, సెప్టెంబర్ 02 ( అక్షర కలం ) : తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల నూతన అధ్యక్షులుగా ఎంపెల్లి వీరాస్వామి ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ సంఘం మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి బసారికాని హరికృష్ణ అధ్యక్షతన మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సన్న ఈ సందర్భంగా మాట్లాడతూ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను , సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. అంబేద్కర్ సంఘాలను రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో బలోపితం చేయాలనే ఉద్దేశంతో అంబేద్కర్ కమిటీలను నిర్మాణం చేయడం జరుగుంతుందని తెలిపారు. ఇందులో భాగంగా మంగపేట మండలంలోని అంబేద్కర్ సంఘం మండల కమిటీ, సబ్ డివిజన్ కన్వీనర్, జిల్లా కన్వీనర్ లను నియమించడం జరిగిందన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండలం నూతన అధ్యక్షులుగా ఎంపెల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా బోడ రామచంద్రం, రాంటేనికి సందీప్, ములుగు డివిజన్ కన్వీనర్ గా బాసారికాని హరికృష్ణ, మోదుగు బాబు, జిల్లా కన్వీనర్ గా ఎడ్ల నరేష్ ను నియమించారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర నాయకులు జంగిలి భాస్కర్, జిల్లా కన్వీనర్ కనకం దేవదాసు, మంగపేట మండల అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పళ్ళికొండ యాదగిరి, అంబేద్కర్ విగ్రహ దాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు , జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, మురుకుట్ల నరేందర్, రాజు నాయక్ , జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు రాజమల్ల సుకుమార్, ఎల్పి. ముత్యాలు, ఎదురుగట్ల రామస్వామి, బసరికాని నాగార్జున, అంబేద్కర్ సంఘం సలహాదార్లు పూజారి సురేందర్, మైల జయరాం రెడ్డి, బండ జగన్ మోహనరెడ్డి, అయ్యోరి యానయ్య ముత్తినేని ఆదినారాయణ, నాగేశ్వరరావు, పాయం రమేష్, కల్తీ మధు, కొమరం బాలయ్య, నైనారపు కేశవులు, భాస్కర్, ఎల్పి రవి దాసరి ఎల్లయ్య, గాజర్ల రాజు , ఎల్పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆది కర్మయోగి అభియాన్ విజయవంతం

### జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్

**అక్షర కలం/ భద్రాచలంప్రతినిధి**







ఏజెన్సీ మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు ఆది కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా సేవ, సంకల్ప, సమర్పణ అనే నినాదంతో వివిధ శాఖల అధికారులు గిరిజనులను చైతన్య పరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

మంగళవారం నాడు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,ఇతర శాఖల అధికారులు మరియు మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం అవ్వడానికి మండల్ లెవెల్ శిక్షకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల్ లెవెల్ శిక్షకులకు పలు సూచనలు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, వారి జీవన శైలి, పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయని, ఆ గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామంలోనీ గిరిజన యువకులు మరియు మహిళల సహాయంతో గ్రామములో ఇంటింటికి మరియు పొలాల గట్ల వెంబట తిరిగి సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లబ్ధీ వుడ్, ఫారెస్ట్ మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్వాడి మరియు పాఠశాల భవనాలు, జీవిత బీమా, ఆది సురక్ష బీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి కావలసిన వారికి అక్కడే దరఖాస్తులు రాయించుకొని పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్స్ చెప్పింది ప్రతి అంశం మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ శిక్షకులు శ్రద్ధగా విని గ్రామములో తప్పనిసరిగా అమలు చేయాలని, గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం ఫోటో కవరేజ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా చేయాలని అన్నారు గిరిజనుల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ప్రతి శాఖ అధికారి నిర్లక్ష్య వైఖరి కనబరచకుండా ప్రత్యేక శ్రద్ధతో అమలుచేసి ప్రతి ఒక్క గిరిజనులకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పి ఓ బి.రాహుల్ మాట్లాడుతూ సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్ ద్వారా విడుదల అయ్యే సంక్షేమ పథకాలు గిరిజన గ్రామాలలో అమలవు తున్నాయని, ఈ పథకాలు గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు అందించి వారి సంక్షేమానికి దోహదపడుతున్న అధికారులు గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని, ఈ పథకాలు ప్రతి గిరిజనులకు అందించి వారి జీవనోపాధికి మరియు సంక్షేమానికి లబ్ధి చేకూరేల మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ఆది కర్మయోగి అభియాన్ అనే కొత్త కార్యక్రమం అమల్లోకితీసుకువచ్చిందని, ఈ పథకాలు గ్రామములో విస్తృతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా కొన్ని శాఖలను గుర్తించి వారికి స్టేట్ లెవెల్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, ఫారెస్ట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, రూరల్ వాటర్ డిపార్ట్మెంట్ శాఖల అధికారులు గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఇక్కడ మూడు రోజులు శిక్షణ అందిస్తారని, శిక్షణ తీసుకున్న అధికారులు ఈనెల తొమ్మిది.పది.తేదీలలో గ్రామాలలో పర్యటించి గ్రామంలోని ఎన్జీవోస్ సహకారంతో వ్యక్తిగత మరియు కమ్యూనిటీ పరంగా బెనిఫిట్స్ గురించి గిరిజన ప్రజలకు తెలియజేసి వారి సంక్షేమానికి పాటుపడే విధంగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి ముందుకు తీసుకొని పోవాలని ఆయన అన్నారు.ఆది కర్మయోగి అభియాన్ పథకం మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న పొందొమ్మిది మండలాలలోని నూటముపై గ్రామాలలో పగడ్బందీగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలతో పాటు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద గ్రామాలలో బ్లాక్ లెవెల్ అధికారులు చేపట్టవలసిన కార్యాచరణ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిడబ్ల్యుఓ స్వర్ణలత లేనినా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు,జిల్లా మాస్టర్ శిక్షకులు మధువన్, మాధవరావు, జస్వంత్ ప్రసాద్, సంతోష రూపా, సలీం మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలి







### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, సెప్టెంబర్,2 (అక్షర కలం )**

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లపై సమీక్షించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా మౌలిక వసతులు, ఓటర్లు ,మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై తహసిల్దార్ శ్రీనివాస్ తో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులన్నింటిని విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో కు పంపించాలని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి వంటగదిని,డైనింగ్, పరిసరాలను తరగతి గదులను తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడుతూ వివిధ కూరగాయలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాల పై వారికి అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజనం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, అయితే గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ఈ పథకం కింద సరైన దరఖాస్తులు రానందున నల్గొండ జిల్లాలో ప్రత్యేకంగా డ్రైవ్ లా నిర్వహించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1,2017 నుండి ఇప్పటివరకు కుటుంబ పెద్ద మరణించి ఉంటే ఆ కుటుంబానికి ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అందుతుందని తెలిపారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహసిల్దారులు వారికి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోలకు పంపించాలని చెప్పారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవో ఎస్ టి వెంకన్న ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

# అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలి




### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, సెప్టెంబర్,2 (అక్షర కలం )**



మంగళవారం ఆమె ఆర్ డి ఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రచురణ, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, , ఇందిరమ్మ ఇండ్లు,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, వీధి కుక్కల పై అవగాహన అంశాలపై సమీక్షించారు .రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో తుది ఓటరు జాబితాను మంగళవారమే ప్రచురించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల జాబితాను సైతం ప్రచురించాలని చెప్పారు. ఎక్కడైనా తాత్కాలిక పోలింగ్ కేంద్రాల అవసరం ఉంటే వెంటనే ప్రతిపాదించాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్లు, పోలింగ్ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై సమీక్షిస్తూ తహసీల్దారులు, ఎంపీడీవోలు గ్రామాల నుండి దరఖాస్తులను స్వీకరించదమే కాకుండా, త్వరగా పరిశీలించి ఆర్ డి ఓ కు పంపించాలన్నారు. ఆర్డిఓ వీటన్నింటిని పూర్తిస్థాయిలో విచారించి డిఆర్ఓ లాగిన్ కు పంపించాలని చెప్పారు.ఏప్రిల్ ఒకటి, 2017 నుండి కుటుంబ పెద్ద మరణించి ఉంటే కుటుంబం ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె తెలిపారు. ఈ పథకం కింద ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు.వీధి కుక్కలపై అవగాహనను కొనసాగించాలని, ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, ముఖ్యంగా మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, పాఠశాల విద్యార్థుల కు అవగాహన కల్పించాలని చెప్పారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయ ఆవరణలో వీధి కుక్కల పై అవగాహన కై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ ను పరిశీలించారు.



# మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



నల్లగొండ, సెప్టెంబర్ 2 (అక్షర కలం )

నల్లగొండ: పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశాడని అన్నారు. వైయస్సార్ ను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన ఆశ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నాయకులు కత్తుల కోటి, కూసుకుంట్ల రాజిరెడ్డి,చిట్ల వెంకటేశం, మధుసూదన్ రెడ్డి, శ్యాంసుందర్, గాదరి రవి, దొంతినేని నాగేశ్వరరావు, కిన్నెర అంజి, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పెరిక అంజయ్య, పాదం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో.......**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని బుధవారం యూత్ కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నల్గొండ మున్సిపాలిటీలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, మాజీ సర్పంచ్ దొంతినేని నాగేశ్వరరావు, పాదం అనిల్ కుమార్,గాదరి రవి, పెరిక అంజయ్య, పెరిక హరి ప్రసాద్ (చిట్టి), బోరిగం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# - ట్రాన్స్ఫార్మర్ లో కాపర్ వైర్ దొంగతనం చేస్తున్న 4గురు దొంగలను అరెస్టు చేసిన మునగాల పోలీసులు.


**- రైతులకు నష్టం జరిగేలా చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.**

**అక్షర కలం /ప్రతినిధి :**

కోదాడ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం నందు కేసు వివరాలు వెల్లడించిన కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి. రామకృష్ణారెడ్డి మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

**కేసు వివరాలు :**

ఈ సంవత్సరం మార్చి నెల మరియు మే నెలలో మునగాల గ్రామ పరిధిలోని నాగార్జునసాగర్ కెనాల్ పై లిఫ్టు కోసం అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల నుండి కాపర్ వైర్ దొంగతనం చేయడం జరిగిందని సంబంధిత అధికారులు రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై మునగాల స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. రైతులకు నష్టం జరగకుండా ఉండాలి నిందితులను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు నిరంతరం ఎన్ఎస్పి కెనాల్ పై పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగినది. కేసు దర్యాప్తులో ఉండగా ఈరోజు ఉదయం నమ్మదగిన సమాచారంపై బరాఖత్‌గూడెం వద్ద నాగార్జునసాగర్ కెనాల్ పై అనుమానాస్పదంగా వ్యక్తులు ఉన్నారని సమాచారం రాగా మునగాల ఎస్సై తన టీం తో కలిసి అక్కడికి వెళ్లి అక్కడ అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది. వీరిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు పట్టణానికి చెందిన పాలకుర్తి వెంకటరామయ్య వయసు 26 సంవత్సరాలు, గుంటకళ్ళ కాజేశ్వరరావు 27 సంవత్సరాలు, బోయపాటి అశోక్ కుమార్ 27 సంవత్సరాలు, దేవరకొండ ఇషాంక్ 29 సంవత్సరాలు, పరారీలో ఉన్న వ్యక్తి బలిగా శ్రీకాంత్ 28 సంవత్సరాలు గా గుర్తించడం జరిగినది. విచారించగా మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో ఎన్ఎస్పి కెనాల్ పై ట్రాన్స్ఫార్మర్లలో కాపర్ వైర్ దొంగతనం చేసినట్లు వర్తించడం జరిగినది. వీరు నుండి 2 లక్షల 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగినది. నిందితుడు వెంకటరామయ్య గతంలో కాపర్ వైర్ దొంగతనాలు చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. దొంగతనం చేసిన కాపర్ వైర్ ను ఒంగోలు నెల్లూరు తిరుపతి ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులకు ఫ్యాక్టరీ ఏజెంట్లకు కిలో రూ.400 చొప్పున అమ్ముతున్నట్లు గుర్తించడం జరిగినది.అరెస్ట్ చేయబడిన నిందితులు అందరూ స్నేహితులు. అంతా చెడు తిరుగుళ్ళు, దుర్వ్యసనాలు కు బానిస అయినారు, వీరందరికీ నేర చరిత్ర ఉన్నది. వీరంతా సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో పాలపర్తి వెంకట్రామయ్య కి గతం లో కాపర్ వైర్ లు దొంగతనం చేసి అమ్మకునే చరిత్ర ఉన్న నేపధ్యంలో వీరంతా కలసి ఒంగోలే సిటీ నందు సెల్ఫ్ డ్రైవ్ పేరుతో గుర్తు తెలియని కార్ లను కిరాయికి తీసుకుని వచ్చి ఇక్కడ దొంగతనాలకు పాల్పడ్డారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల నుండి అర్ధరాత్రి వేళ ట్రాన్స్ఫార్మర్ టాప్ పైకి లేపి దానిలో గల కాపర్ వైర్ ను దొంగతనం చేసి ఒంగోల్, నెల్లూర్ మరియు తిరుపతి ఏరియాల యొక్క ఫ్యాక్టరీ లకు సంబందించిన గుర్తు తెలియని ఏజెంట్ కు కిలో ఒక్కంటికి రూ. 400/- చొప్పున అమ్ముకుంటూ వచ్చిన




డబ్బుతో జల్సాలు చేస్తూ రైతుల లిఫ్ట్ లు డ్యామేజీ చేయటంతో పాటు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆస్తులకు నష్టం కలిగించారు. వీరంతా కలసి మొత్తం సుమారు (5) క్వింటాళ్ల కాపర్ వైర్ ను దొంగతనం చేసినారు. వీరి అరెస్ట్ లో కీలకంగా వ్యవహరించిన మునగాల %జ×% రామకృష్ణారెడ్డి %జూ% ఇన్స్పెక్టర్ శివ కుమార్, %ూ× డీ%. ప్రవీణ్ కుమార్ %ూ×, ×ణ గుల్బీ% స్టాఫ్ రామారావు, కొండలు, అదే విధంగా సూర్యాపేట %జూ ూ× సిబ్బంది మల్లేశ్, శివ, ఆనంద్, శ్రీను లను కోదాడ . శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించినారు.

# వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తున్నాం

**మంత్రి కోమటిరెడ్డి చొరవతో బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పూర్తి**

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**వైయస్సార్ వర్ధంతి సందర్భంగా బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి నివాళులు**



నల్లగొండ: సెప్టెంబర్ 2 ( అక్షర కలం )

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి దిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గారు అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ హయాంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి చొరవతో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును మంజూరు చేయించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. దీంతో ఈ ప్రాంతంలో 10వేల సాగు ఆయకట్టు పెరిగిందన్నారు. 20 చెరువులను నింపుకోవడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు.బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో నార్కట్పల్లి చెరువును కూడా నింపడం జరిగిందని పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం వైయస్సార్ ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంటు తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. ఆయన స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్సార్ పథకాలను కొనసాగిస్తూనే ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా వైయస్సార్ ఆశయ సాధన కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆశాలకు పని భారం తగ్గించి పని భద్రత కల్పించాలి

**మండల కన్వీనర్, కే నరేంద్ర..**

అక్షర కలం/ కారేపల్లి:



కారేపల్లి: సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆశా వర్కర్ల పై పని భారం తగ్గించి పని భద్రత కల్పించాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) సింగరేణి మండల మహాసభ యూనియన్ అధ్యక్షురాలు వాంకుడోత్ కమల అధ్యక్షతన మంగళవారం కారేపల్లిలో జరగగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామస్థాయిలో పేదల ఆరోగ్యం కోసం పాటుపడుతున్న ఆశా వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కనీస వేతనం అమలు చేయడం లేదని, ఆశాలను కనీసం కార్మికులుగా గుర్తించకుండా ఇన్సూరెన్స్, పిఎఫ్,ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలు కల్పించకుండా పనిచేయించడం శ్రమను దోచుకోవటమేనని విమర్శించారు. మహిళలతో పనిచేయిస్తూ కనీసం పండగలు,ఆదివారాలు, గర్భస్థ సమయంలో సెలవులు వేతనాలు ఇచ్చే స్థితి కూడా లేకపోవడం అనాగరికమని కే నరేంద్ర అన్నారు. 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని అనేక రకాలుగా దశల వారి ఆందోళనలు, పోరాటాలు,సమ్మెలు నిర్వహించినప్పటికీ గత, ప్రస్తుతము అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మెల సమయంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, ఒప్పందాలను అమలు జరపకపోవడం కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమని విమర్శించారు. ఆశా వర్కర్ల డిమాండ్ల సాధనకై ఐక్యత తో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్లబోయిన రాధ, జంగా కళ్యాణి, సరస్వతి, ఈసాల ఈశ్వరి, అచ్చమ్మ, సుజాత, పద్మ, బుజ్జమ్మ, స్వాతి, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఆశా వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల నూతన కమిటీ ఎన్నిక**

ఆశ వర్కర్స్ యూనియన్ మహాసభలో యూనియన్ సింగరేణి మండలం నూతన అధ్యక్షురాలిగా వాంకుడోత్ కమల, కార్యదర్శిగా ఎస్ పద్మ ఉపాధ్యక్షురాలుగా జంగా కళ్యాణి,స్వాతి, సహాయ కార్యదర్శులుగా ఈసాల ఈశ్వరి, పి సుజాత, కోశాధికారిగా మేదరి కుమారి, మరో 10 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

# డా!! వై.యస్.ఆర్.కి ఘననివాళులు ఆర్.యం పి.యం.పిలు



అక్షర కలం/ భద్రాచలం:

ఆర్ .యం.పి.%ం%పి. యం.పి.లకు శిక్షణ ఇప్పించిన దేవుడుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పదహారోవ వర్ధంతి సందర్భంగా వారికివే మా ఘననివాళులుఎప్పటికీ పేద బలహీన వర్గాల హృదయాల్లో నిలిచిపోయిన నాయకుడు డాక్టర్ వై.యస్ రాజశేఖ రెడ్డి గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాచల మండలంఅధ్యక్షులు కాటా.సత్యం( భద్రాచల మండలం అధ్యక్షులు)ఆర్. వెంకటేశ్వర్లు (వెంకట్) భద్రాచల మండలం సెక్రెటరీ ఘనంగా నివాళులర్పించారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు

అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుప్రజల కోసమే బతికినవాడు.. ప్రగతి కోసమే జీవించిన నాయకుడు.. చరిత్ర మర్చిపోలేని పేరు.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలచిపోయిన పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేడు ఆ దివంగత మహానేత వైఎస్ ఆరాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మండల కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్...

**నిరసనగా భారీ స్థాయిలో రోడ్డెక్కిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

**కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు, అక్రమ కేసులు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖమ్మం జెడ్ పి సెంటర్లో బిఆర్ఎస్ భారీ నిరసన, ధర్నా, రాస్తారోకో**



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కమిషన్ల పేరుతో, ఎంక్వైరీలతో కాలయాపన చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసే ప్రణాళికతో ఎండగడుతామని, అదేవిధంగా సిబిఐ పేరుతో బిజెపి-కాంగ్రెస్ లు కుట్రచేసి మా అగ్రనేత కెసిఆర్ ను టచ్ చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్.జె.సి. కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, బెకులపల్లి ఎస్.ఎస్.సి.ఎస్ చైర్మన్ బి.రెడ్డి నాగచంద్రారెడ్డి లు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసన నేపధ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఖమ్మం జెడ్.పి సెంటర్లో పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రోడ్డెక్కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్.. అంటూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్ళ పోరాడి సాధించిన గౌరవం కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ళ పాలించినా తలాపున గోదారి పారుతున్న తెలంగాణ రైతులకు నీటి చుక్క ఇవ్వలేదు కాని కేసీఆర్ రైతుల కోసం ప్రాణం పెట్టి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించారన్నారు. ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశ నుండే కుట్రలు చేస్తోందన్నారు. ఇప్పుడు సీబీఐ పేరుతో కేసీఆర్ ని టార్గెట్ చేయడం చూస్తే బీజేపీ%-%కాంగ్రెస్ కలసి తెలంగాణపై దాడి చేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రజలు వీరి కుట్రలను ఏ మాత్రం సహించరు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నాం" అని



హెచ్చరించారు. ఈ సందర్భంగా పి.సి. ఘోష్ ఇచ్చిన నివేదికను చించి చెత్త బుట్టలో వేశారు. కొద్దిసేపటికే పోలీసులు బలవంతంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి టూ టౌన్, వన్ టౌన్, 3 టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ నగర కార్పొరేటర్లు మక్బూల్, దాదే అమృత, అల్లా రోష్నా, తోట గోవిందమ్మ, రామారావు, శీలంశెట్టి రమా వీరభద్రం,



కూరాకుల వలరాజు, దండా జ్యోతి రెడ్డి, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, తోట ఉమారాణి వీరభద్రం, ముక్కాల కమల రాజేష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, మాజీ మంత్రి అజయ్ కుమార్ పిఏ కిరణ్, మాజీ కార్పొరేటర్లు, బి ఆర్ టి యు, కార్మిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగం లేని భూ భారతి

### యూరియా దొరకక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు

### బిఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రమేశ్

మంగపేట, సెప్టెంబర్ 02 ( అక్షర కలం ) :

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి రైతులకు ఉపయోగ పడడం లేదని బిఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ విమర్శించారు. మంగళ వారం మండలంలోని రాజుపేటలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహరావు అధ్యక్షతన బిఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా బాడిశ నాగ రమేశ్ మాట్లాడుతూ ధరణిని బంగాళాఖాతంలో కలపాలి అన్న కాంగ్రెస్ నాయకులు రైతులకు ఉపయోగ పడని భూ భారతిని ఎక్కడ కలపాలో చెప్పాలని



ప్రశ్నించారు. కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్లు అన్న సామెతల భూ భారతి ఉందని, ధరణిని బంగాళాఖాతంలో వేయాలని అన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న భూ భారతితో రైతులకు ఏమి ప్రయోజనం చేకూరుతుందో చెప్పాలని బాడిశ నాగరమే ష్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అది ఓర్చుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో తొక్కాలని ప్రగల్బాలు పలికి ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతితో రైతులకు ఒరిగింది ఏమీ లేదని, ధరణిలోనే ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభించిందని అన్నారు. కొత్తగా వచ్చిన భూ భారతితో భూమి సమస్యలు తీరలేదు సరి కదా మరెన్నో కొత్త సమస్యలతో రైతులు నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని జూన్ 2 వ తేదీకి ఇస్తానన్న రాజీవ్ యువ వికాసం ఇప్పటివరకు ఊసే లేదని, ఇందిరమ్మ ఇండ్లు, రైతు ఋణ మాఫీ, మహిళలకు నెలకు 2500 వందలు, గ్యాస్ సబ్సిడీ, తులం బంగారం, మహిళలకు స్కూటిల హామీలు ఎటు పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు అన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలతో గద్దెను ఎక్కి ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహా రావు, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, జిల్లా జీవ వైవిద్య డైరెక్టర్ కర్రీ శ్యాం బాబు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, తెలంగాణ ఉద్యమ కారుడు మల్లికంటి శంకర్, ఎస్డి హుస్సేన్, చదలవాడ సాంబశివ రావు, రాయ సాహెబ్, వెల్లలచెర్వు విశ్వేశర రావు, పొదె తే జ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రైస్తవ మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ మంగళవారం సూర్యాపేట జిల్లాకు విచ్చేసి, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్‌తో కలెక్టరేట్ సమావేశ మందిరములో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.



సూర్యాపేట,సెప్టెంబర్,2( అక్షర కలం)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామ స్థాయికి చేరవేసి ప్రతి అర్హుడూ లబ్ధి పొందేలా చూడడం అందరి బాధ్యత అని. జిల్లాలో క్రైస్తవ మైనారిటీల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడంలో పాస్టర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ మైనారిటీల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు, ఋణ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వీటిని మరింత మంది లబ్ధిదారులు పొందేలా ప్రతి పాస్టర్ తమ సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, పాస్టర్స్, క్రైస్తవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాల్వోడ్డు గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఘాట్‌ను పరిశీలించిన ఖమ్మం పోలీస్ కమిషనర్







అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

గణేశ్ విగ్రహాల నిమజ్జనం పురస్కారించుకొని ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ప్రాంతాన్ని నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజా, నగర మేయర్ నిరజా, సంభాధ్రి ఉత్సవ కమిటీ వారితో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. శోభాయాత్ర, నిమజ్జన సమయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారిపై అడ్డుగా వైర్లు, చెట్టు కొమ్మలు లేకుండా చొరవ తీసుకోవాలని సూచించారు. మున్నేరు వరద ఉధృతి దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రత్యామ్నయ మార్గాలలో వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా క్రేన్లు, ఫ్లడ్ లైట్లు, మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు వుండాలని, సీసీ కెమెరాలను కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం అయ్యేలా చూసుకొవాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, పోలీసులతో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా శోభాయాత్ర, నిమజ్జనం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో సహకరించుకోవాని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి ఇన్స్‌పెక్టర్ మోహన్ బాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ %జుజు% కృష్ణలాల్, %రావీజ% అనిల్, %ణజుజు% శ్రీనివాస్ రావు, సంభాధ్రి ఉత్సవ కమిటీ విద్యాసాగర్, వినోద్ లహౌటి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్.2 (అక్షర కలం)





మంగళవారం కోదాడ మండలం కొమరబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి లో జరుగుతున్న ఫిజిక్స్ సబ్జెక్టు నోట్ బుక్ లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు.మీరు భవిష్యత్ లో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువు కుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకి తెలియజేసి ప్రోత్సాహించారు.తదుపరి కోదాడ బాలుర ఉన్నత పాఠశాల లో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలను సందర్శించి చదువు తో పాటు ఆటలపై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులను ప్రోత్సాహించారు. అనంతరంకోదాడ పట్టణం లో వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగవంతంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,ఎం ఈ ఓ సలీం షరీఫ్,హాస్పిటల్ సూపరిటీడెంట్ ప్రవీణ్, ప్రధాన ఉపాధ్యాయులు గోవింద్, మార్కండేయ, ఉపాధ్యాయులు శేషగిరిరావు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉన్నది...

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్...

### గణేష్ నిమజ్జనానికి 1500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు...

### జిల్లా ఎస్పీ నరసింహ...

సూర్యాపేట,సెప్టెంబర్,2 (అక్షర కలం )





జిల్లాలో ఈనెల 5,6 తారీఖులలో జరిగే గణేష్ నిమజ్జనానికి



పటిష్టమైన ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం సూర్యాపేటలో గణేష్ నిమజ్జనం చేయు సద్దుల చెరువును పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పరిధిలో నిమజ్జనం సంబంధించి ఆర్డిఓ, డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయించాలని. అలాగే మండల వ్యాప్తంగా, మున్సిపాలిటీ పరిధిలో గల కోదాడ, హుజూర్నగర్ తిరుమలగిరి లో ఎక్కువ విగ్రహాలు వస్తే ప్రణాళికలు సిద్ధం చేసుకుని రెవెన్యూ, పోలీస్, ఏర్పాటు చేయాలని, రూరల్ పరిధిలో, టౌన్ పరిధిలో నిమజ్జనం జరిగే ప్రదేశాలలో పెద్ద విగ్రహాలు నిమజ్జనం జరిగే ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాప్తంగా ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని, వేరే చోట చేస్తే భద్రతపరంగా ఇబ్బందులు ఎదురవుతాయని విగ్రహాలు సద్దుల చెరువు చేరుకోవడానికి రోడ్డు మ్యాప్ కూడా సిద్ధం చేశామని రూట్ మ్యాప్ ద్వారానే విగ్రహాల నిమజ్జనానికి రావాలని నిమజ్జనం తర్వాత ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా మరల వేరే దారిలో వెళ్లాలని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3200 విగ్రహాలు ఉన్నాయని, వీటిని నిమజ్జనం చేయుటకు గాను 1500 మంది పోలీసులను బందోబస్తు కొరకు వినియోగిస్తున్నామని , ప్రజలకు మహిళలకు, వృద్ధులకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, విగ్రహాలను త్రాగునీటికి ఉపయోగించే పాలేరు రిజర్వాయర్లో, సాగర్ కెనాల్ లో నిమజ్జనం చేయరాదని, ఎక్కడైతే నిమజ్జనానికి ఏర్పాటు చేసామో అక్కడ మాత్రమే నిమజ్జనం చేయాలని వేరే ప్రదేశంలో, మూసి రిజర్వాయర్ లో కూడా నిమజ్జనం చేయరాదని ఆలా చేస్తే భద్రత పరంగా ఇబ్బందులు ఎదురవుతాయని, నిమజ్జనం జరిగే 5,6 తారీఖులలో ఉదయం తొందరగా విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొని వచ్చి సూర్యుడు అస్తమించే లోపు నిమజ్జనం చేసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ , సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు రాకుండా గ్రహాలు ఒకదాని వెనుక ఒకటి వరుస క్రమంలో వచ్చి వచ్చి నిమజ్జనం చేయించాలని, ఫిషరీస్, ఫైర్, ఇరిగేషన్ శాఖలవారు గజ ఈతగాళ్లను ఏర్పాటుచేసి నిమజ్జనం జరిగే రెండు రోజులు 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని, డిఎం అండ్ హెచ్ ఓ , జి జి హెచ్ సూపర్డెంట్ వారి టీం తో టౌన్, మండలాలలో హెల్త్ క్యాంప్స్ మరియు అంబులెన్సు ఏర్పాటు చేయాలని. నిమజ్జనం చేయు ప్రదేశంలో క్రేన్స్ లొకేషన్, అప్లోడ్ పాయింట్, పూజా సామాగ్రి కలెక్షన్ పాయింట్ ప్రణాళిక బద్ధంగా ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, మత్స్య ఇరిగేషన్, ఫైర్ శాఖల అధికారులు, సూర్యాపేట ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి .





**నల్లగొండ, సెప్టెంబర్, 2 (అక్షర కలం )**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని నల్లగొండ పట్టణ సమీపంలోని చర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు, చర్లపల్లి 15 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఇస్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో చర్లపల్లి లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇస్రం శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని అందరి అభిమాన ముఖ్యమంత్రి అన్నారు. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించారని అలాగే రైతులకు రుణమాఫీ చేసి రైతుబంధువయ్యారని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ 108 వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత వైయస్సార్ కే దక్కిందన్నారు. ఆయన ఆశయాలు ప్రజల అభివృద్ధి కోసమే అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి నాయకులు పాలన సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిన్నపురెడ్డి జాన్ రెడ్డి, ప్రతీక్ రెడ్డి ,రాపోలు సత్తమ్మ, రాపోలు మంగమ్మ, పాలకేంద్రం చైర్మన్ సత్తిరెడ్డి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పెరిక శంకర్, కటికం వినయ్ కుమార్, ముక్కామల యాదయ్య, పిన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు ,పాల్గొన్నారు.

## 31 వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఘనంగా అన్నదానం ..ప్రముఖులకు సన్మానం.





**నల్లగొండ,సెప్టెంబర్,2 (అక్షర కలం )**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక 15వ వార్డు శ్రీనగర్ కాలనీలో బండ్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు బండ్ల భాను ప్రకాష్ రెడ్డి యూఎస్ఏ, జన్మదిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మహా అన్నదాన ప్రసాద వితరణ గావించారు, అన్నదానానికి కాలనీలోని ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే, టూ టౌన్ ఎస్సై సైదులు 15వ వార్డ్ కౌన్సిలర్ , ఖయ్యూం బెగ్, మరొక కౌన్సిలర్ బుర్రిచైతన్య, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మధుసూదన్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేయగా వారిని బండ్ల శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు, బండ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ రెడ్డి సురేష్ కుమార్ రెడ్డి మౌనిక రెడ్డిల ఆర్థిక సహకారంతో అన్నదానం నిర్వహించగా కార్యక్రమంలో బండ్ల పార్వతమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరాజు, మిర్యాల స్వామి ,ఉమ్మారెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న జిల్లా జడ్జి

**అక్షర కలం /ప్రతినిధి:**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని న్యూ తిరుమల నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు యాదగిరి రెడ్డి, చిలుముల బాల్ రెడ్డి, బండారి యాదగిరి, నామి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డే దేవేందర్ రెడ్డి, పెసర నవీన్ రెడ్డి, అలుగుబెల్లి మధుసూదన్ రెడ్డి, వీరయ్య, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనాన్ని సజావుగా నిర్వహించేలా

# అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,సెప్టెంబర్ 2, (అక్షర కలం ):**

వినాయక నిమజ్జనం పై మంగళవారం ఆయన జిల్లా ,డివిజన్ అధికారులతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.నిమజ్జనం జరిగే సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాలలో ఆర్డీవోల కార్యాచరణ ప్రణాళికలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అన్నిచోట్ల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎవరూ నీళ్లలో పడిపోకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని, హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్కులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలన్నారు.సూర్యాపేటలోని సద్దుల చెరువు, రత్నాపురం, కోదాడలో పెద్ద చెరువు, హుజూర్ నగర్ లో మఠంపల్లి, చింతలపాలెం ఘాటు, నేరేడుచర్ల, పాలకీడు ,ఘాట్ల వద్ద నిమజ్జనం జరిగే అవకాశం ఉందని ,ఈ నెల 4, 5, 6వ తేదీలలో నిమజ్జనానికి వినాయక విగ్రహాలు వస్తాయని ఆర్డీవోలు జిల్లా కలెక్టర్ కు వివరించగా, స్పష్టమైన తేదీలను సంబంధిత ఆర్గనైజేషన్ల ద్వారా సేకరించి దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశృతి చోటు చేసుకోకుండా ఆయా శాఖలు వారికి సంబంధించిన విధులు జాగ్రత్తగా నిర్వహించాలని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఫిషరీస్, విద్యుత్ తదితర శాఖలు ముందే క్షేత్రస్థాయిలో పర్యటించి రూట్ మ్యాప్లు రూపొందించి దాని ప్రకారం చర్య తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే అన్ని చోట్ల హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడమే కాకుండా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖలు వారికి సంబంధించి ఒక ప్రతినిధిని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేయాలన్నారు. బారికేడింగ్ ,లైటింగ్ విషయంలో రాజీ పడవద్దని, ఈరోజు సాయంత్రం లోగా రూట్ మ్యాప్ తయారుచేసి తనకు సమర్పించాలని ఆదేశించారు. నిమజ్జనం చేసే రోజు ట్రాఫిక్ దారి మళ్లింపు పై ప్రజలకు ముందే అవగాహన కల్పించేందుకు ప్రెస్ నోట్ జారీ చేయాలని, అలాగే నిమజ్జనం రోజున బెల్ట్ షాపులు మూసివేయాలని, మద్యం అమ్మకాలు నిలిపోవేయలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పోలీసు అధికారులు బందోబస్తు తో పాటు, నిమజ్జనం సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారులపై పెద్ద , పెద్ద గుంతలను పూడ్చివేయాలని, వినాయకులు వచ్చే దారి నిమజ్జనం అయిపోయిన తర్వాత తిరిగి వెళ్లే దారులు స్పష్టంగా ఉండేలా చూడాలని, గజ ఈతగాళ్లు ఉదయం విధులలోకి రిపోర్ట్ చేసినప్పటినుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు అక్కడే ఉండాలన్నారు. వినాయక విగ్రహాలను తరలించేవాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం చేసే రోజు డ్రైడే నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు . సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ ఆర్డీఓలు, వైద్య ఆరోగ్య, మత్స్య, విద్యుత్, తదితర శాఖల అధికారులు మాట్లాడారు.







## మహబూబాబాద్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ

# హాస్టల్ భవనం శుభారంభం



### - మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ ప్రధాన అతిథులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు, విద్యాసంస్థల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలవుతోందని చెప్పారు. జిల్లాకు ఇప్పటికే 18 టన్నుల యూరియా చేరిందని, ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి అదనపు యూరియా కోటా సాధించేందుకు మంత్రివర్గ బృందం త్వరలో ఢిల్లీ వెళ్లనుందని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించడం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని స్పష్టం చేశారు.








Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218855